# ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరం

### ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కుల పంపిణి:- తాజామాజీసర్పంచ్ కాలేరు. శ్రీనివాస్



**అక్బర్ పేట భూంపల్లి. ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ దినపత్రిక):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదనీ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున మండల పరిదిలోని మోతె గ్రామానికి చెందిన సింద్రమైన నర్సింహులుకు 34500=00, సుతారి నాగరాణికి 19500,యం మౌనికకు 17000, రూపాయల సీఎంఆర్ ఏఫ్ చెక్కులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మెరకు మాజి సర్పంచ్ శ్రీనివాస్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం రోజున అక్బర్ పేట భుంపల్లి మండలంలోని మోతె గ్రామంలో అందజేశారు. అనారోగ్యంతో బాద పడిన పేదలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అదుకోవడమే ముఖ్య మంత్రి సహాయ నిది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలను పొందిన వారికి ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఆదుకునే లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి సహాయ నిది ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్దమైన చంద్రం, నర్మెట రంజిత్, చంద్రం, రమేష్,, బుచ్చులు, కొత్త రాజిరెడ్డి, చిలుక స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య కూ నివాళలు అర్పించినా.. మాజీ చైర్మన్ చంద్రారెడ్డి..





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కురుమ సంఘం సమాక్షం లో బీజేపీ నాయకులు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాగారం పరిధిలోని సత్యనారాయణ కాలనీలో దివంగత దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా ఆయన కు నివాళులర్పించారు.నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసినా ధీర యోధుడు దొడ్డి కొమరయ్య, మరియు దొడ్డి కొమరయ్య త్యాగాల ను, ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పోషించినా పాత్ర కీలకం అని కౌకుంట్ల చంద్రారెడ్డి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ టిడిపి అద్యక్షులు కొండా జంగారెడ్డి,అన్నంరాజు సురేష్,భాస్కర్, గణేష్, రెడ్డి నాయక్, నాగరాజు, కురుమ సంఘం సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, కాలనీ వాసులు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతా -: బండి రమేష్




**కూకట్ పల్లీ ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ):** కూకట్ పల్లీ నియోజకవర్గం బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం లో పది సంవత్సరాలు అవినీతి అక్రమాలను సాక్షదారాలతో బయటపెడతా అని.హెచ్చరించారు.హెచ్చీయూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు కూకట్ పల్లీ శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు.దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత పది ఏళ్లలో కూకట్ పల్లీ నియోజకవర్గంలో చెరువులు కుంటలు శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి భూమిని కాపాడుకుంటున్నామని హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీ కి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర టిఆర్ఎస్ ది అని ఇప్పుడు కూడా హెచ్చీయూ విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు.తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు. సన్న బియ్యంతో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్‌ను ప్రజలకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు ,లక్ష్మయ్య, దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి ,గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్ ,శివచౌదరి, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ పెంపు మాటల్లోనే... చేతల్లో ఎప్పుడో?.

### రూ. 4000 పెన్షన్ హామీ ఎక్కడ?
### వృద్ధులు, దివ్యాంగుల కన్నీళ్లు హామీలు నీటిమీద రాతలు..
### సింహాసనం దక్కింది... హామీలు మర్చిపోయారా?
### వృద్ధుల కన్నీళ్లు ఎప్పుడూ తుడుస్తారు?
### పెన్షన్ హామీ ఎప్పటికి నెరవేరుతాయి?
### వెంటనే చర్యలు తీసుకోవాలి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. టి మాణిక్యం:**ఉమ్మడి జిల్లాలో రాజకీయపార్టీలు ఎన్నికల సమయంలో పేదలు, దివ్యాంగులు వృద్ధులు, వితంతులు, ఆసరా లేని మహిళలు వంటి సమాజంలోని అట్టడుగు వర్గాల ఆకాంక్షను రేకెత్తించే విధంగా గొప్ప గొప్ప హామీలు ఇస్తాయి. మీ జీవన ప్రమాణాలను ఉన్నంతం చేస్తాం ఆర్థిక భద్రత కల్పిస్తాం పెన్షన్లు పెంచుతాం కొత్త సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెడతాం అంటూ మైకులకు పట్టుకొని ప్రసంగాలు చేస్తారు. ఈ మాటలను నమ్మి తమ జీవితాల్లో కొంత వెలుగు చూడాలని ఆశతో ఈ బలహీన వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఆయా పార్టీల అధికారంలోకి తెస్తారు. కానీ. ఎన్నికల్లో గెలిచి సింహాసనం అధిష్టించిన తర్వాత ఈ రాజకీయ పార్టీలు తమ హామీలను మర్చిపోయినట్లు వ్యవహరిస్తాయి"ప్రభుత్వ ఖజానాల్లో డబ్బులు లేవు, ఇలా అమలు చేయగలం? అని సాకులు చెప్పడం మొదలుపెట్టాయి దీంతో ఆశలతో ఓటేసిన పేదలు పెన్షన్లు దారులు మోసపోయిన భావనతో నిరాశతో మునిగిపోతారు. ఈ విధానం రాష్ట్రవ్యాప్తంగా సర్వత్ర తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులు, ఆసరాలేని మహిళలు వంటి వర్గాలు సమాజంలో అత్యంత దుర్భరస్థితిలో ఉన్నారు వీరి శరీరకంగా లేదా ఆర్థికంగా ఎటువంటి ఉపాధి పొందలేని పరిస్థితిలో ప్రభుత్వం అందించే పెన్షన్లను సంక్షేమ పథకాలపై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నారు ఈ వర్గాలకు ప్రభుత్వం ఆసరా ఒక జీవనాధారం అంటిది అయినప్పటికీ ప్రభుత్వాలు ఈ సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని నిరంతరం ఇవ్వాలమవుతున్నాయి. నెలనెలా సకాలంలో అందించవలసిన పెన్షన్లు నేల తరబడి ఆలస్యం అవుతున్నాయి కొన్ని సందర్భాల్లో పెన్షన్లు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంచబడుతున్నాయి దీనివల్ల ఈ వర్గాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు మానసిక ఒకటికి గురవుతున్నాయి రోజువారి ఖర్చులకు సరైన డబ్బులు లేక, అనేకమంది పస్తులతో బాధపడుతూ. ఆరోగ్యం క్షీణించి స్థితికి చేరుకుంటూ ఉన్నారు ఇది వారి జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపడమే కాక వారి ఆత్మగౌరాన్ని కూడా దెబ్బతీస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది వివిధ జిల్లాల్లో నియోజక వర్గాలు మండలాలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ఈ అసంతృప్తి వ్యక్తం అవుతుంది పెన్షన్ల పెంపు కోసం కొత్త పెన్షన్ల మంజూరు కోసం లక్షలాదిమంది ఎదురుచూస్తున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ ప్రభుత్వం. ఈ వర్గాలకు ఇచ్చిన హామీ అంటే ఎక్కువ ఇస్తామని చెప్పడంతో 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ వర్గాలు బలమైన మద్దతు ఇచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం ప్రచారంలో పెన్షన్లు రూ.4000 కీ పెంచుతాం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం. వంటి హామీలతో ప్రజలను ఆకర్షించి హామీలను నమ్మి వృద్ధులు దివ్యాంగులు వికలాంగులు ఆసరా లేని మహిళలు కాంగ్రెస్ వెన్నుదన్నుగా నిలిచారు ఇప్పుడు వారంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. అయితే అధికారంలోకి వచ్చిన ఏడాది గడుస్తున్నా ఈ హామీల అమలు గడిచి గణనీయమైన పురోగతి కనిపించడం లేదు. దీంతో"ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాల బాటలోనే నడుస్తుందా? మమ్మల్ని మళ్లీ మోసం చేస్తారా? అనే సందేహాలు ప్రజల్లో బలంగా నాటుకున్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది అర్హులు ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తులు సమర్పించి సంవత్సరాల తరబడి ఎదురుచూస్తూ ఉన్నారు. కొందరు గత 5ఏలుగా మరికొందరు దశాబ్దాల పైబడి పెన్షన్ కోసం వేచి చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోంది. పెన్షన్ మొత్తాలను పెంచడం కొత్త పెన్షన్లను మంజూరు చేయడం వంటి హామీలు ఇప్పటికీ కాగితాలకే పరిమితమై ఉన్నాయి. దీనిపై దివ్యాంగులు వికలాంగులు, వృద్ధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు"ఎన్నికలకు సమయంలో మాకు ఆశలు రేకెత్తించి. గెలిచిన తర్వాత మమ్మల్ని పట్టించుకోవడం లేదు మా బతుకులు బాగుపడతాయని ఆశపడితే, ఇప్పుడు నిరాశతోనే రోజులు గడుపుతూ ఉన్నాం"అని వారు ఆవేశంగా చెబుతున్నారు కొందరు పెన్షన్ ఆలస్యం వల్ల అప్పుల పాలై మరికొందరు రోజువారి అవసరాలకు డబ్బులు లేక ఆకలితో అలమటిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గం. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అంతా కలిసి ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలి పెన్షన్లను సకాలంలో అందించడం. పెండింగ్ లో ఉన్న దరఖాస్తు లను వెంటనే పరిశీలించి అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయడం హామీ ఇచ్చిన మేరకు పెన్షన్ మొత్తాలను పెంచడం వంటి చర్యలు అత్యవసరం. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడం ఎందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలి పేదలు,వృద్ధులు దివ్యాంగులు, వికలాంగులు వంటి వారి ఆశలు మీరు గారకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఒకవేళ ఈ హామీలు కేవలం ఓట్ల కోసం చేసిన నాటకంగా మిగిలిపోతే తెలంగాణ ప్రజలు భవిష్యత్తులో ఏ పార్టీని నమ్మే స్థితిలో ఉండకపోవచ్చు. కాబట్టి రేవంత్ రెడ్డి సర్కారు ఈ సమస్యలను తీవ్రంగా పరిగణలోకి తీసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలం లో దొడ్డి కొమురయ్య 98వ జయంతి...

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలంలోని అన్ని గ్రామాలలో దొడ్డి కొమరయ్య కురుమ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం శంకర్పల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో అన్ని గ్రామాల నుండి విచ్చేసిన కురుమ బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు భగత్ సింగ్ గా పేరు పొందిన దొడ్డి కొమురయ్య కురుమను గుర్తు చేసుకుంటూ దొడ్డి కొమరయ్య కురుమ విగ్రహాన్ని శంకరపల్లి మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని కురుమల ఐక్యతను చాటి చెప్పేలా ఉండాలని శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కురుమలు సూచించారు.





# యువకులు రాజకీయాల్లో ఎదగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

### సూర్యవర్మకి అభినందనలు తెలిపిన అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్



**సిద్దిపేట టౌన్/రూరల్ అర్బన్, ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ దినపత్రిక):**గురువారం రోజున ఆర్టీఏ మెంబర్‌గా నియమితులైన సూర్యవర్మని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ లీగల్‌సెల్ జనరల్ సెక్రటరీ,అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో సూర్యవర్మా మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని పని చేసినవల్లను పార్టీ ఎనాటికైనా గుర్తుస్తుందని అన్నారు.దానికి ప్రత్యక్ష నిదర్శనం తన నియమకమేనన్నారు అడ్వకే ట్ బైరీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిజమైన కార్యకర్తలకు గుర్తింపు కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండబోయిన రాజు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డంప్ యార్డ్ రద్దు చేయాలి

### బొంతపల్లి వీరన్న గూడెం రైతు ప్రతినిధుల డిమాండ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**నల్లవల్లి ప్యారానగర్ డంప్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు 58వ రోజు చేరుకున్నాయి.రిలే నిరాహార దీక్షలో బొంతపల్లి వీరన్న గూడెం రైతు సంఘం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు.నిరసన కార్యక్రమంలో.. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, తులసీదాసు,జేఏసీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, పొచుగారి మోహన్ రెడ్డి,శంకర్, గోపాల్, యాదగిరి, ఆకుల సత్యనారాయణ, రమణరెడ్డి,మంద భాస్కర్ రెడ్డి, దీక్షలో రైతు సంఘం అధ్యక్షులు రాజు, గణేష్అప్ప, మహేష్ గౌడ్, రాహుల్ రెడ్డి, వీరేశం, శివుడు, సహదేవ్, సత్తారాంయాదగిరి, చంద్రశేఖర్ ,జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో వెల్టూర్ గ్రామంలో రేషన్ దుకాణంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా టీజీఎల్ఎంసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి రావడం జరిగింది పెద్ద ఎత్తున ప్రజలు రేషన్ షాప్ వద్దకు వొచ్చి సంతోషంగా సన్న బియ్యం తీసుకోవడం జరిగింది నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు పెద్దలు కూడా సన్నబియ్యం తినాలి అనే ఉదేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదాని అన్నారు

ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అద్యేక్షులు సిద్దన్న, సదాశివపేట మార్కుట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్ కంది కృష్ణ సదాశివపేట ఎమ్ఆర్ఓ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో పిడుగు పడి 20 మేకలు మృతి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో పిడుగు పాటుతో గురువారం మేకలు మృతి చెందాయి స్థానిక వెంకటాపూర్ చెరువు సమీపంలో లచ్చయ్య చెందిన 20 పైగా మేకలు మృత్యు వాతపడ్డాయి మేకల మేపడానికి వెళ్లిన లచ్చయ్య కూతురు అదృష్ట వశాత్తు ప్రమాదం నుంచి బయట పడ్డారు అలాగే పిడుగు పడినా స్థలానికి కొద్ది దూరంలో వర్షానికి తలదాచుకుంటున్న లచ్చయ్య కూతురుతో పాటు ఆమె అక్క కుమారుని బయటపడ్డారు

# సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో శ్రీ సీతరామ కళ్యాణం - ఉగాది పురస్కారాలు - సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లీ ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ):**సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి, జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర




ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీసోదరమణులందరు పెద్దఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో- చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితలులు పాల్గొన్నారు.

# రైతంగా పోరాట యోధుడికి మంత్రి దామోదర రాజనర్సింహ ఘన నివాళులు

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి , రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య అంటే సాయిరాం తెలంగాణ రైతంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు తిరుగులేని రైతాంగ పోరాట యోధుడని అందరూ నమ్ముతుంటారు మా భూములు మాకని దొడ్డు కొమురయ్య గొడ్డలి చేతబట్టి ఆనాడు తిరగబడి ఎవరు భూములు వాళ్ళే ఉండాలని దాడి చేయడంతో రైతులలో ఆనందోత్సవం ఏర్పాటు



అయినది. దొడ్డు కొమురయ్య స్ఫూర్తితో రైతులంతా సంతోషంగా పంట పొలాలు పండించడం జరిగినాయి దొడ్డి కొమురయ్య హోటల్ చేతబట్టి ప్రత్యర్థులపై విరుచుకబడి అందరిని ఇరగదీసి ఆనాటి చరిత్రలో భాగంగా ఇప్పుడు ఉన్నటు వంటి రైతులకు పోరాట యోధుడుగా మిగిలిన ఘనత దొడ్డి కొమురయ్యకు దక్కిందని మంత్రి తెలిపారు. అలాగే కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతన్న పోరాట సాహిదా దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా ఆమె జిల్లా కేంద్రంలోని కొమురయ్య విగ్రహానికి కలెక్టర్ పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారు లు,ప్రజాప్రతినిధులు జిల్లా కురుమ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మైనారిటీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**సంగారెడ్డిలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వజయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ నేటి యువతకు దొడ్డి కొమురయ్య ఆదర్శమని తెలిపారు. ఆయన దొడ్డి కొమురయ్య కురుమ జయంతి గ్రామాల నుండి విచ్చేసిన క్రమ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య గుర్తు చేసుకుంటూ దొడ్డి కొమురయ్యను విగ్రహాన్ని త్యాగాలకు అతీతంగా నిలిచినటువంటి దొడ్డు కొమురయ్యను మార్గాన్ని చూసుకుంటూ విద్యార్థులు నడుచుకోవాలని రత్నప్రసాద్ తెలిపారు. ఈ



కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా వచ్చినటువంటి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో లేనిపోని మాటలు చెప్పి గద్దెక్కి ఇప్పుడు ఏమి లేదని చెప్పడం విడ్డూరమని ఆయన నిరూపిం చారు. 10 ఏళ్ల పాలనలో ముస్లింలకు మైనారిటీలకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జరిగాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి అందరికీ దండయాత్రల కనిపిస్తుందని ఆయన విమర్శించారు. మీరు ఏమి భయపడవద్దు వచ్చేది మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం మీరు భయపడే అవసరం లేదు మేము అండగా ఉంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కోను కోర్పస్ చెట్లను తొలగించాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందించిన పనగట్ల చక్రపాణి గౌడ్

**కాప్రా,(వాస్తవ తెలంగాణ న్యూస్ ):**మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలో కుషాయిగూడ ప్రధాన రహదారి మధ్యలో హరిత హారం పేరిట గత ప్రభుత్వం కోనో కార్పస్ మొక్కలను నాటడం జరిగింది. అయొక్క మొక్కలు పెరిగి పెద్దవయ్యి నేడు మహా వృక్షం లా తయారై నేడు కుషాయిగూడ ప్రజల ఆరోగ్యం మీద తీవ్ర చెడు ప్రభావం చూపుతున్నాయి. ఈ కోనో కార్పస్ చెట్ల వల్ల ఒక్క ఉపయోగం కూడా లేకపోవడమే కాకుండా ఈ చెట్లు విడిచే కార్బన్ డయాక్సైడ్ పీల్చడం వలన కుషాయిగూడ ప్రజలకు మరియు కుషాయిగూడ వర్తక వ్యాపారాలకు ఊపిరితిత్తుల సమ



స్యలు మరియు గుండె సంబంధిత వ్యాధులు తలెత్తుతు న్నాయి అని తెలుసుకొని నేడు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జగన్ గారిని కలిసి ఈ యొక్క ప్రజల ఆరోగ్యలను దెబ్బ తీసే కోనో కోర్పస్ చెట్లను వెంటనే తొలగించి అట్టి ప్రదేశంలో మంచి అక్సీజన్ ఇచ్చే చెట్లను నాటవలసిందిగా కోరి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య,క్యాత దినేష్, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభినందన అవార్డు అందుకున్న తూప్రాన్ మున్సిపల్ కమిషనర్...




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లో అనుకున్న లక్ష్యాన్ని 82.17% సాధించినందుకు గురువారం నాడు సి డి ఎం చేతుల మీదుగా తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డికి బెస్ట్ అప్రిషియేషన్ అవార్డ్ అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అనునిత్యం అందరిని ఉత్తేజపరుస్తూ ముందుకు సాగించిన మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ని, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,బిల్ కలెక్టర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను మరియు కార్యాలయ సిబ్బందిని అభినందించడం జరిగింది.

# దొడ్డి కొమరయ్య కూ నివాళలు అర్పించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి..



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ కురుమ సంఘం సమక్షం నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం పరిధిలోని సత్యనారాయణ కాలనీలో దివంగత దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమరయ్య అని,ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని బీజేపీ సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నంరాజు సురేష్, భాస్కర్,గణేష్,కురుమ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ వాసులు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# సదాశివపేట మండలం సూరారం గ్రామంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఎంపీయుపిఎస్

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో నందు 03.04.2025 గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు విద్యార్థులు చెరుకుగా పాల్గొంటూ వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉర్ద మేడం తెలుగు మేడం మధ్యమాల్లో చక్కగా బోధించారు కార్యక్రమంలో డీ ఒగా సాత్విక్ ఎంఈఓ శంకర్ ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్ ఉపాధ్యాయులుగా ఈశ్వరి దివ్య రమేష్ నాగలక్ష్మి శ్రావణ భార్గవి ఉర్దూ మీడియం నుండి ఉపాధ్యాయులుగా శిరిన్ బేగం షిరిన్ ఫాతిమా బయాన్ జైనాబ్ సైతాన్ నీలోఫర్ పరాన్ ఫర్ హాన్ షేక్ శైజన్ తదితరులు పాల్గొన్నారు మార్గదర్శకులుగా ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ శివశంకర్ ఉపాధ్యాయులు బాలరాజ్ సిరాజ్ అహ్మద్ శుజావుద్దీన్ నిర్వర్తించారు సి ఆర్ పి నాగరత్నం చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానం చేశారు



# ఎల్ఆర్ఎస్ గడు 30 వరకు పొడిగింపు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** ఎల్ఆర్ఎస్ గడువును ఈ నెల 30 వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ ఫీజులు 20 శాతం రైతు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లేనియెడల ఎల్ఆర్ఎస్ గడువు ముగియడంతో ప్రజలకు ఇబ్బంది వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆమె సూచించారు. ఈనెల 30 లోపు ఎల్ఆర్ఎస్ ను కట్టుకుని 20 శాతం రాయితీ పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# యువకులు రాజకీయాల్లో ఎదగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం

**సూర్యవర్మకి అభినందనలు తెలిపిన అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్**



**సిద్దిపేట టౌన్/రూరల్ అర్బన్, ఏప్రిల్ 03 (వాస్తవ తెలంగాణ దినపత్రిక):**గురువారం రోజున ఆర్టీఏ మెంబర్‌గా నియమితులైన సూర్యవర్మని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మా నించిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ డీసీసీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ, అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్ కార్యక్రమంలో సూర్యవర్మా మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని పని చేసినవల్లను పార్టీ ఎనాటికైనా గుర్తుస్తుందని అన్నారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం తన నియమకమేనన్నారు అడ్వకే ట్ బైరీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిజమైన కార్యకర్తలకు గుర్తింపు కాంగ్రెస్ పార్టీలోనే సాధ్య మన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండబోయిన రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పెద్దపీట: నరాల పెంటయ్య





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పెద్దపీట వేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నరాల పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల నాయకులతో కలిసి గురువారం నాడు ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేదలకు పెద్దలకు తేడా లేదని అన్ని వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనంతరం జై భీమ్ నినాదాలు చేస్తూ రాజ్యాంగం గౌరవాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, తుమ్మలరాజు, సిద్ధిరాములు గౌడ్, రమేష్,మహిపాల్ రెడ్డి, భాస్కర్ చారి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోహార్ దొడ్డి కొమరయ్య... మరవద్దు నీ అమరత్వం తెలంగాణ ప్రజానీకం

**మాజి వర్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్...**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధి లోని సత్యనారాయణ కాలనీ లో దొడ్డీ కొమరయ్య 98వ జయంతి సందర్భంగా మాజి వర్డ్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకు లు సాయినాథ్ గౌడ్ కొమురయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొమురయ్య. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం



పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వా నికి నిదర్శనం. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధీరుడు దొడ్డి కొమరయ్య అని సాయినాథ్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపాలిటీ టీడీపి కొండా జంగారెడ్డి,అన్నంరాజు శ్రీనివాస్, అన్నాంరాజు సురేష్ ,భాస్కర్ ,గణేష్,లో నాగారం కుర్మసంగం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

